మామడ : గోదారంగనాథుల కల్యాణం నిర్వహిస్తున్న అర్చకులు

ఖానాపూర్‌లో..

ఘనంగా గోదాదేవి కల్యాణం

ఖానాపూర్, జనవరి 13 : ఖానాపూర్‌లోని లక్ష్మీవేంకటేశ్వర్ల ఆలయంలో శనివారం గోదా రంగనాథుల కల్యాణం కనుల పండువగా జరిగింది. స్వామివారి ఉత్సవ మూర్తులకు పంచమృతాలతో అభిషేకం చేశారు. ఆలయ ప్రధాన అర్చకులు చక్రపాణి వాసుదేవాచార్యులు కల్యాణాన్ని జరిపించారు. పలు కాలనీల మహిళలు అమ్మ వారికి ఓడి బియ్యం సమర్పించి కానుకలు అందజేశారు. ఆలయ కమిటీ ఆధ్వర్యంలో అన్నదానం చేశారు. ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు స్వామివారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ కమిటీ అధ్యక్ష, కార్యదర్శులు అడ్డగట్ల రాజన్న, పొలంపెల్లి రమేశ్, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

మామడలో..

మామడ, జనవరి 13 : ధనుర్మాసోత్సవాల్లో భాగంగా మండల కేంద్రంలోని శ్రీలక్ష్మీ వెంకటేశ్వర ఆలయంలో గోదారంగనాథుల కల్యాణం కనుల పండువగా జరిగింది. ఈ సందర్భంగా దేవత మూర్తుల విగ్రహాలను సర్వాంగ సుందరంగా అలంకరించారు.అనంతరం అన్నదానం నిర్వహించారు. సర్పంచ్ హన్మగౌడ్, ఎంపీటీసీ నవీన్‌కుమార్, ఆలయ కమిటీ అధ్యక్షుడు మేకం అశోక్, నర్సారెడ్డి, ప్రభాకర్‌రెడ్డి, తిరుమలేశ్ ఉన్నారు.

దస్తురాబాద్‌లో..

దస్తురాబాద్, జనవరి 13 : మండల కేంద్రంలోని వేంకటేశ్వర స్వామి, రేవోజిపేట లోని రామలింగేశ్వరి స్వామి ఆలయాల్లో గోదారంగునాథుల కల్యాణం కనుల పండువగా నిర్వహించారు. భక్తులు హాజరై కల్యాణాన్ని తిలకించారు. అనంతరం మహిళ భక్తులు అమ్మ వారికి ఒడి బియ్యం, కానుకలు సమర్పించారు. ఆలయ కమిటీ అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు.

న్యూవెల్మల్‌లో..

సోన్, జనవరి 13 : సోన్ మండలం న్యూ వెల్మల్‌లో లక్ష్మీవేంకటేశ్వర ఆలయంలో శనివారం గోదాదేవి కల్యాణ మహోత్సవం కనుల పండువగా నిర్వహించారు. పురోహితులు రామకృష్ణ, నవీన్ వేద మంత్రోచ్చారణాల మధ్య కల్యాణోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. గ్రామస్తులతో పాటు చుట్టూ పక్కల గ్రామాల ప్రజలు పెద్ద సంఖ్యలో స్వామి వారి కల్యాణంలో పాల్గొన్నారు. అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.

నిర్మల్‌లో..

నిర్మల్ అర్బన్, జనవరి 13 : నిర్మల్‌లోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన లక్ష్మీ వేంకటేశ్వర స్వామి ఆలయంలో శనివారం రాత్రి గోదా రంగనాథుల కల్యాణ మహోత్సవాన్ని వేద పండితుల ఘనంగా నిర్వహించారు. స్వామి వారి పల్లకీని ఊరేగించారు. చిన్నారులు, యువతులు చేపట్టిన సాంస్కృతిక, దాండియా నృత్యాలు అందరిని ఆకట్టుకున్నాయి. ఆలయ చైర్మన్ ఆమెడ శ్రీధర్, ఆలయ ధర్మ కర్తలు, పట్టణ ప్రజలు పాల్గొన్నారు.

దస్తురాబాద్ : భక్తులకు తాళిని చూపిస్తున్న అర్చకులు కొండమా చార్యులు


సోన్ : స్వామి వారి కల్యాణంలో పాల్గొన్న భక్తులు

నిర్మల్‌అర్బన్ : పూజలు చేస్తున్న ఆలయ ధర్మకర్తలు, భక్తులు

జడ్పీ చైర్ పర్సన్ పూజలు

దిలావర్‌పూర్ జనవరి 13 : మండలం లోని ప్రసిద్ధ కాల్వ లక్ష్మీ నరసింహస్వామి ఆలయంలో శనివారం నిర్మల్ జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ విజయలక్ష్మి, కుటుంబ సభ్యులతో కలిసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ పండితులు ఆమెకు స్వాగతం పలికారు. అనంతరం ఆలయం లో ప్రత్యేక పూజలు చేశారు. నృసింహుని ఆభిషేక కార్యక్రమంలో పాల్గొన్నారు. ధర్మపురి నరసింహస్వామిని దర్శించు కొని ప్రత్యేక పూజలు చేశారు. అర్చకులు స్వామి వారి తీర్థ ప్రసాదాలను అందించారు. ఆలయ చైర్మన్ పూజారం మహేశ్, ధర్మ కర్తలు గూండ్ల నర్సయ్య, మాజీ చైర్మన్ చిన్న య్య, ఆలయ పండితులు రాము, వెంకటేశ్, శ్రీనివాస్ తదితరులున్నారు.

జడ్పీ చైర్‌పర్సన్ విజయలక్ష్మికి తీర్థప్రసాదాలను అందిస్తున్న పండితులు

మార్కెట్‌లో సంక్రాంతి సందడి

భైంసా/కుంటాల, జనవరి 13 : సంక్రాంతి పండుగ సామగ్రి కొనుగోళ్లతో మార్కెట్‌లో పండుగ వాతావరణం నెలకొంది. విద్యా సంస్థలకు సెలవులు కావడంతో పిల్లలు పతంగులు కొనుగోలు చేసి ఎగురవేస్తున్నారు. విద్యా, ఉద్యోగం, వ్యాపారం, ఇతరాత్ర అవసరాలకు ఎక్కడెక్కడో ఉంటున్న వారంతా ఊళ్లకు చేరుకుంటున్నారు. పిండి వంటల తయారీకి కావాల్సిన సామగ్రి కొనుగోళ్లతో మహిళలు బిజీగా ఉన్నారు.

పతంగుల దుకాణంలో సందడి

అంగన్‌వాడీ కేంద్రాల్లో సంక్రాంతి వేడుకలు

దస్తురాబాద్, జనవరి 13 : మండలంలోని పలు అంగన్‌వాడీ కేంద్రాల్లో శనివారం అంగన్‌వాడీ టీచర్ల ఆధ్వర్యం లో సంక్రాంతి పండుగ వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా అంగన్‌వాడీ కేంద్రం ఎదుట టీచర్లు, చిన్నారులు రంగు రంగుల ముగ్గులను వేశా రు. చిన్నారుల తలపై బోగి పండ్లను టీచర్లు పోశారు. అంగన్‌వాడీ టీచర్లు, చిన్నా రులు, తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా ముగ్గుల పోటీలు

ఖానాపూర్ టౌన్, జనవరి 13 : ఖానాపూర్ పట్టణంలోని 5వ వార్డు ఇంద్రానగర్‌లో హిందూ సంఘాల యూత్ సభ్యులు శనివారం ముగ్గుల పోటీలు నిర్వహించారు. ఈ నెల అయోధ్యలో బాలరాముడి ప్రాణప్రతిష్ట కార్యక్రమం సందర్భంగా ఈ ముగ్గుల పోటీలు నిర్వహించినట్లు సభ్యులు తెలిపారు. విజేతలకు ఈ నెల 22న బహుమతులు ప్రదానం చేస్తారని పేర్కొన్నారు. ముగ్గుల పోటీలను మున్సిపల్ చైర్మన్ అంకం రాజేందర్ పరిశీలించారు. నాయకులు కొక్కుల ప్రదీప్ తదితరులున్నారు.

ముగ్గుల పోటీలను పరిశీలిస్తున్న మున్సిపల్ చైర్మన్ అంకం రాజేందర్

కుమ్మరి ఉద్యోగుల సంక్షేమానికి కృషి చేస్తా

భైంసా, జనవరి 13 : కుమ్మరి ఉద్యోగుల సంక్షేమ సంఘానికి తనవంతు కృషి చేస్తానని ఎమ్మెల్యే రామారావు పటేల్ పేర్కొన్నారు. శనివారం భైంసాలోని తన నివాసంలో కుమ్మర ఉద్యోగ సంక్షేమ సంఘం క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో కుమ్మరి ఉద్యోగుల సంక్షేమ సంఘం అధ్యక్షుడు పరమేశ్వర్, ప్రధాన కార్యదర్శి సాయన్న, కోశాధికారి శ్రీనివాస్, ఉపాధ్యక్షుడు భూషణ్, ప్రతినిధులు. తదితరులు ఉన్నారు.

ఆర్థిక సాయం

ఎదులాపురం, జనవరి 13 : ఇచ్చోడ లోని జడ్పీఎస్ఎస్ 2004-05 పదో తరగతి బ్యాచ్‌కు చెందిన తమ తోటి స్నేహితురాలి ఉమా మహేశ్వరి భర్త సంజయ్‌కు శనివారం వారి నివాసంలో ఆర్థిక సాయం అందజేశారు. ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడి దవాఖానలో చికిత్స చేయించుకున్నారు. ఈ విషయం తెలుసుకున్న తోటి స్నేహితులందరు స్పందించి రూ.29300 ఉమామహేశ్వరి, భర్తకు అందజేశారు. ప్రమాదానికి గల కారణాలు అడిగి తెలుసుకున్నారు. స్నేహితులు స్రవంతి, సృజన్, నాందేవ్, రాజేశ్వర్, సత్యజిత్ ఉన్నారు.

క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభం

భైంసాటౌన్ : క్రికెట్ పోటీలను ప్రారంభిస్తున్న నాయకులు

భైంసాటౌన్, జనవరి 13 : మండలంలోని వానల్‌పాడ్ గ్రామంలో శనివారం స్థానిక నాయకులు క్రికెట్ టోర్నమెంట్‌ను ప్రారంభించారు. నక్కల వంశీ రెడ్డి, లక్ష్మణ్ జ్ఞాపకార్థం టోర్నమెంట్ నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు. కార్యక్రమంలో స్థానిక నాయకులు రాంకుమార్, ముత్యం రెడ్డి, కారోబార్ నారాయణ, తదితరులు పాల్గొన్నారు.

ముధోల్‌లో..

ముధోల్, జనవరి 13 : ముధోల్‌లోని జడ్పీహెచ్ఎస్ మైదానంలో క్రికెట్ టోర్నమెంట్ బీజేపీ మండల ఇన్‌చార్జి తాటివార్ రమేశ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువత క్రీడలతో పాటు చదువులో ముందుండాలని సూచించారు. కార్యక్రమంలో నిర్వాహకులు విష్ణు, సాయి పే, బీజేపీ మండల అధ్యక్షుడు కోరి పోతన్న, నాయకులు ధర్మపురి శ్రీనివాస్, సపటోళ్ల పోతన్న, అగ్గోల యోగేశ్, రాంకీ, క్రీడాకారులు తదితరులు ఉన్నారు.

వాలీబాల్ విజేత హిమాయత్‌నగర్

సారంగాపూర్, జనవరి 13 : మండలం లోని బండరేవుతండాలో 31వ నానుమహారాజ్ పురస్కరించుకొని ఆలయ కమిటీ సభ్యులు వాలీబాల్, క్రికెట్, జూనియర్ కబడ్డీ పోటీలను నిర్వహించారు. వాలీబాల్ పోటీల్లో ప్రథమ బహుమతి హిమాయత్‌నగర్ జట్టుకు రూ.6001, ద్వితీయ బహుమతిని కొత్తగూడెం జట్టుకు రూ. 5001, తృతీయ బహుమతిని కొత్తగూడెం జట్టుకు రూ. 3001 నగదును అందజేశారు. అలాగే జూనియర్ కబడ్డీ పోటీల్లో ప్రథమ బహుమతి సాధించిన నాగాపూర్ జట్టుకు రూ.3001, ద్వితీయ బహుమతిని సాధించిన కుప్టి జట్టుకు రూ. 1751, తృతీయ బహుమతి యాల్‌దన్నూర్ జట్టుకు రూ. 1251 నగదును నిర్వాహకులు అందజేశారు.

కరెంట్ షాక్‌తో బర్రె మృతి

సోన్, జనవరి 11 : సోన్ మండలం మాదాపూర్ గ్రామానికి చెందిన సందీప్‌రెడ్డికి చెందిన బర్రె శనివారం ఉదయం మేతకు వెళ్లడంతో విద్యుత్ షాక్‌తో మృతి చెందినట్లు బాధిత రైతు పేర్కొన్నారు. గ్రామ శివారులోని తీగలు తెగిపడడంతో మేత మేసుకుంటూ వెళ్లిన బర్రె కరెంట్ షాక్‌కు గురై మృతి చెందింది. దీని విలువ సుమారు రూ. 80వేల వరకు ఉంటుంది.

కడ్తాల్ అయ్యప్ప ఆలయం ముస్తాబు

సోన్, జనవరి 11 : సోన్ మండలం కడ్తాల్ గ్రామంలోని అయ్యప్ప ఆలయం కర్పూర మకరజ్యోతి దర్శనానికి ముస్తాబైంది. ఉమ్మడి జిల్లాలోని మొదటి ఆలయమైన ఇక్కడ సుప్రసిద్ధ శబరిమలై ఆలయం తరహాలోనే పూజా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు ఆలయ గురుస్వామి నర్సా రెడ్డి తెలిపారు. ఈ క్రమంలోనే సంక్రాంతి వేడుకలు జరుగుతాయని, ఉదయం స్వామివారికి సుప్రభాత సేవ అనంతరం విశేష అలంకరణ చేపట్టనున్నట్లు తెలిపారు. స్వామి వారి ఆభర ణాలు, ఉత్సవ విగ్రహాన్ని రథంలో ప్రతిష్టించి గ్రామ వీధుల్లో ఊరేగించనున్నట్లు పేర్కొన్నారు. మధ్యాహ్నం అన్నదానం, సాయంత్రం శబరిమలలో మకరజ్యోతి దర్శన సమయంలోనే ఇక్కడ కర్పూర మకరజ్యోతి దర్శనం ఉంటుందన్నారు. భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

కంది పంట దగ్ధం

ముధోల్, జనవరి 13 : మండలంలోని తరోడా తండా గ్రామానికి చెందిన ఆడె రాజేశ్ రైతు కంది పంటను గుర్తుతెలియని దుండగులు నిప్పంటించినట్లు బాధితుడు రాజేశ్ తెలిపారు. ఆయత తెలిపిన వివరాల ప్రకారం.. దాదాపు రెండెకరాల్లో కంది పంటను కోసిన తర్వాత ఒకచోట కుప్పగా వేసి ఉంచారు. గుర్తు తెలియని దుండగులు కుప్పకు నిప్పంటించారు. పంట పూర్తిగా దగ్ధమైందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.

ఎస్పీని కలిసిన ట్రాఫిక్ ఎస్ఐ

నిర్మల్ అర్బన్, జనవరి 13 : జిల్లా ఎస్పీ జానకి షర్మిలను నూతనంగా ట్రాఫిక్ ఎస్ఐగా పదవీ బాధ్యతలు చేపట్టిన సాయి కృష్ణ జిల్లా పోలీసు కార్యాలయంలో మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆమెకు పుష్పగుచ్ఛం అందించారు. పట్టణంలో శాంతిభద్రతలతో పాటు ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని ఎస్పీ సూచించారు.

డీసీసీ అధ్యక్షుడిని కలిసిన దేవరకోట చైర్మన్

నిర్మల్ అర్బన్, జనవరి 13 : దేవరకోట ఆలయ చైర్మన్ ఆమెడ శ్రీధర్ శనివారం డీసీసీ అధ్యక్షుడు కుచాడి శ్రీహరి రావును ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వెంకటేశ్వర స్వామి ప్రసాదాన్ని అందించారు. కార్యక్రమంలో ఆలయ డైరెక్టర్ అయ్యన్నగారి శ్రీనివాస్, రఫీ తదితరులున్నారు.

రిమ్స్ రక్తనిధి కేంద్రానికి చైర్స్ అందజేత

ఎదులాపురం, జనవరి 13 : జిల్లా కేంద్రంలోని రిమ్స్ అభివృద్ధికి స్వచ్ఛంద సంస్థలు తమ వంతు సహాయ సహకారాలు అందించాలని రిమ్స్ డైరెక్టర్ రాథోడ్ జైసింగ్ కోరారు. శనివారం రిమ్స్ రక్తనిధి కేంద్రానికి ఆదిత్య ఖండేష్కర్ సొసైటీ, రాంగోపాల్ కాంతాదేవి చాప్‌అర్వల్ ఆధ్వర్యంలో ఆరు చైర్లు అందచేశారు. ఈ సందర్భంగా వారిని అభినందించారు. కార్యక్రమంలో రిమ్స్ సూపరిండెంట్ డాక్టర్ అశోక్, డీఎంహెచ్‌వో రాథోడ్ నరేందర్, సొసైటీ అధ్యక్షుడు ఆదిత్య ఖండేష్కర్, రిమ్స్ బ్లడ్‌బ్యాంక్ అధికారి సుధాకర్, సిబ్బంది పాల్గొన్నారు.

రాములోరి అక్షింతల పంపిణీ

నిర్మల్ అర్బన్, జనవరి 13 : జిల్లా కేంద్రంలోని శ్రీనగర్ కాలనీలో శనివారం అయోధ్య నుంచి వచ్చిన రాముల వారి అక్షిం తలను కాలనీ అధ్యక్షుడు బొడ్డుల భాను చందర్ ఆధ్వర్యంలో పంపిణీ చేశారు. స్థానిక హనుమాన్ ఆలయం వరకు మహిళలు మంగళహారతులతో తరలివచ్చా రు. ఆలయంలో పూజలు చేశారు. అక్షింతలను ఇంటింటికీ తిరుగుతూ పంపిణీ చేశారు.

మామడలో..

మామడ, జనవరి 13 : అయోధ్య రామాలయం నుంచి వచ్చిన అక్షింతలను న్యూలిం గంపెల్లి, దిమ్మదుర్తి, న్యూసాంగ్వి గ్రామాల్లో ఉరేగింపు నిర్వహించారు. అనంతరం ఇంటింటికీ పంపిణీ చేశారు. వైస్ ఎంపీపీ ఏనుగు లింగారెడ్డి, సర్పంచ్‌లు నూనెల గంగాధర్, భూమన్న, గ్రామస్తులు లోలం భోజన్న, సురేందర్‌గౌడ్, హరి, వెంకటేశ్ ఉన్నారు.

ముధోల్‌లో..

ముధోల్, జనవరి 13 : ముధోల్‌లో యువకులు భాజాభజంత్రీల మధ్య అయోధ్య అక్షింతలను పంపిణీ చేశారు. యువకులు, గ్రామ పెద్దలు ఉన్నారు.

నిర్మల్‌అర్బన్ : అయోధ్య ఆలయచిత్రపటాన్ని ప్రదర్శిస్తున్న కాలనీ వాసులు

మామడ : బిమ్మదుర్తిలో అక్షింతలతో ఊరేగింపు నిర్వహిస్తున్న భక్తులు

భవనం పైన గాలి పటాలను ఎగురవేస్తున్న పిల్లలు

పండుగ వేళ .. పిల్లలూ జాగ్రత్త

- గాలి పటం ఎగురవేస్తున్నారా.. జర భద్రం
- అధికారుల సూచన

దస్తురాబాద్, జనవరి 13 : సంక్రాంతి పండుగ వచ్చిందంటే చాలు చిన్నా, పెద్ద తేడా లేకుండా గాలిపటాలు ఎగురవేసేందుకు పోటీ పడుతుంటారు. పిల్లలు పతంగులు ఎగుర వేస్తూ సందడి చేస్తుంటారు. ఈ నెల 12 నుంచి 17 వరకు పాఠశాలలకు ప్రభుత్వం సంక్రాంతి సెలవులను ప్రకటించింది. ఈ సమయంలో పిల్లలపై జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులు సూచిస్తున్నారు. జాగ్రత్తలు పాటిస్తేనే ప్రమాదాలు జరుగకుండా ఉంటుంది. గాలి పటాలను ఎగిరేయడం తప్పుకాదు. కానీ వాటికి తీసుకోవాల్సిన జాగ్రత్తలు మాత్రం ఎవరూ పాటించారు. పెద్ద భవనాల పైకి వెళ్లి గాలి పటాలను ఎగిరేస్తుంటారు. కానీ గాలి పటం ఎత్తుకు ఎగరాలి అనే తొందరలో ఆ భవనంపై ఎక్కడ నిల్చున్నామనేది పట్టించుకోరు. అంతే కాకుండా విద్యుత్ వైర్లు ఉన్నాయానేది చూసుకోకుండా గాలిపటాలను ఎగురవేస్తుంటారు. ఇలా చేయడం చాలా ప్రమాదకరం. కొంత మంది రోడ్డు మీద వాహనాలు, పాదచారులు వస్తున్నా పట్టించుకోకుండా గాలి పటాలను ఎగురు వేస్తుంటారు. ఇందులో చేసే పెద్ద పొరపాటు ఎంటంటే వాటికి మాములు దారం కాకుండా చైనా మంజా దారం ఉపయోగించడం వల్ల అవి అటుగా వెళ్తున్న వారి మెడకు చుట్టుకుంటున్నాయి. తల్లిదండ్రులు తమ పిల్లలు గాలి పటాలను ఎగుర వేస్తున్న సమయంలో గమనిస్తూ ఉండాలని అధికారులు సూచిస్తున్నారు.

విద్యుత్ తీగల వద్ద పతంగులు ఎగురేయవద్దు

భైంసా, జనవరి 13 : సంక్రాంతి పండుగ సందర్భంగా చిన్నపిల్లలు పతంగులు ఎగుర వేసేటప్పుడు పలు జాగ్రత్తలు పాటించాలని విద్యుత్ ఏడీఈ ఆదిత్య పేర్కొన్నారు. విద్యుత్ తీగలు, సెల్‌ఫోన్ టవర్లు ఉన్న చోట గాలి పటాలు ఎగుర వేయవద్దని, విద్యుత్ తీగలు, స్తంభాలు, చెట్లపై పతంగులు పడితే తీసుకునే ప్రయత్నం చేయవద్దని సూచించారు. రోడ్ల వెంట గాలిపటాల కోసం పరుగులు పెట్ట వద్దని, ప్రమాదాన్ని ప్రాణం మీదకి తెచ్చుకోవద్దన్నారు. ఇంటి దాబాపై, విద్యుత్ లైన్లు ఉన్న వద్ద పతంగులు ఎట్టి పరిస్థితుల్లో ఎగురవేయవద్దని, ఆరు బయట, ఖాళీ ప్రదేశాలు, మైదానాల్లో మాత్రమే ఎగురవే యాలన్నారు. వినియోగదారులు విద్యుత్‌పై అప్రమత్తంగా ఉండాలని సూచించారు.

ఇద్దరికి తీవ్ర గాయాలు

లక్ష్మణచాంద, జనవరి 13 : మండలంలోని చింతచాంద గ్రామ బ్రిడ్జి సమీపంలో శనివారం రెండు ద్విచక్రవాహనాలు ఢీకొనడంతో ఇద్దరికి తీవ్ర గాయాలయ్యాయి. స్థానికులు అందిచిన వివరాల ప్రకారం.. మండలంలోని చింతల్ చాంద గ్రామానికి చెందిన చాకలి అజయ్, అశ్వక్ ఒక ద్విచక్రవాహనంపై వస్తున్నారు.బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ సమీప బంధువు జాదవ్ అంబారావ్ వెళ్తున్న ద్విచక్రవాహనాన్ని అజయ్, అశ్వక్ ఓవర్‌టేక్ చేస్తుండగా ఢీకొట్టుకున్నారు. దాంతో అజయ్, అంబారావ్ తీవ్రంగా గాయపడ్డాడు. గాయపడిన వీరిని అంబులెన్స్‌లో చికిత్స కోసం జిల్లా కేంద్రంలో ఓ దవాఖానకు దవాఖానకు తరలించారు. అంబారావ్ పరిస్థితి విషమించడంతో నిజమాబాద్ తరలించారు. బాధిత కుటుంబాల పిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ శ్రీకాంత్ తెలిపారు.

ఘనంగా పల్లకీ సేవ

పల్లకీని ఊరేగిస్తున్న భక్తులు

నిర్మల్ అర్బన్, జనవరి 13 : జిల్లా కేంద్రం లోని లక్ష్మీవెంకటేశ్వర స్వామి ఆలయంలో ధనుర్మాస ఉత్సవాలను పురస్కరించుకుని ఆలయంలో పల్లకీ సేవ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి చుట్టు పక్కల గ్రామాలకు చెందిన భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. గోవింద నామ స్మరణతో ఆలయ పరిసరాలు మారుమోగాయి. ఆలయ చైర్మన్ ఆమెడ శ్రీధర్, ధర్మకర్తలు భక్తులు పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ CLASSIFIED
OWN BUSINESS OFFER
★ 18-28 సం॥ల యువతీ యువకులకు Rs. 49,000/- ల స్వల్ప పెట్టుబడిలోనే లోకల్ ఫ్రాంచైజీతో పర్మినెంట్ బిజినెస్ ఆదాయం. మల్టీసర్వీసెస్+ట్రైనింగ్+డైలీ సపోర్ట్ @ 15 సం॥ల నమ్మకమైన సర్టిఫైడ్ సంస్థ W.W.I-Hyd. Ph: 9908743603.
NT-2580-All
SPOKEN ENGLISH
★ Speak English in 30 Days, M.S. Spoken English Classes - Easy way to Speak English, online/offline batches, Kaghaznagar. Cell: 9989693418.
NTK-317219
గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధము లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.
Classified Ads
మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం.. మన
నమస్తే తెలంగాణ
క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం
4 లైన్ల ప్రకటన కేవలం 200/- మాత్రమే
ప్రతి ఎక్స్‌ట్రా లైన్‌కి 50/- మాత్రమే
3+1 స్కీం కలదు
ప్రకటనల విభాగం...
GST 5% వర్తించును
మంచిర్యాల: 91827 77676, ఆసిఫాబాద్: 91827 77679
నిర్మల్: 91827 77671, 91827 77677